కుష్ఠు సమస్త మహావ్యాధులకు
మొదటినెలలోనే 40% నివారణ!
బొల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెప్సిన్ అమోఘఔషధం
వివరములకు:- గుంధే రఘురామ గుప్త,
అమర జ్యోతి ఫార్మసీ,
మార్కాపురము. - కర్నూలు జిల్లా.

Regd No. M. 1118

సంపుటం 47 సంచిక 27

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయ స్టోర్
58, టంకసాలవీధి, మద్రాసు-3
మేము అల్యూమినియము, ఎనామిల్ పాత్ర సామగ్రి అన్ని రకములలో శ్రేష్ఠమైనవి. బోకుగాను, చిల్లరగాను, సరసమైన ధరలకు నష్టలయి చేయగలమని ఇపకటించ మిక్కిలి సంతసించుచున్నాము. ఒక దఫా తప్పక రండి!

గురువారం 28-4-1960 XXX THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

దేశభద్రతకు ముప్పు: రక్షణపద్ధతిలో సూత్రదృక్పథం అవశ్యకత

నెహ్రూ వివరణ: జాతీయ రక్షణ శాస్త్ర కళాశాల ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: భారత సరిహద్దుల్లో "నిరంతంగా కానవచ్చే ధోరణిలో" ఏర్పడిన కొత్త ప్రమాదాలను ఎదుర్కొనడానికి సరిహద్దు రక్షణవ్యూహాల ప్రాధాన్యాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచ్చట ముచ్చటించారు.

జాతీయ రక్షణ కళాశాలకు ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచ్చట ప్రారంభోత్సవం చేస్తూ ఇప్పుడున్న రక్షణ సమస్యలను, భవిష్యత్తులో ఏర్పడగల వానిని ఎదుర్కొనడానికి గాను ఈ కళాశాల స్థాపన "తప్పని సరిగా అవసరం" అయిందన్నారు. దేశ రక్షణ సమస్యలను పరిశీలించగా, చాలకాలంవరకు భారతదేశం ఎదుర్కొనవలసిన వుంటుందని కూడా వివరిస్తూ ఇలా అన్నారు:—

"మన పొరుగువారందరితో సుశాంతియుతంగాను, సహకార భావంతోను జీవిస్తూ వుండాలనేది మనవాంఛితంగా వుంది: అయితే ఏ రక్షణ వ్యవస్థ అయినా కేవలం ఆదర్శాలతోనే వ్యవహరించలేదు. అది వాస్తవికమైనదిగాను, ఎలాంటి పరిస్థితుల నెదుర్కొనడానికైనా నిరంతరం సంసిద్ధంగాను వుండితీరాలి."

ముందుగా పాకిస్తాన్‌నుంచి, ఆ తరువాత చైనానుంచివచ్చిన ప్రమాదాలను బహుశా మనస్సులో వుంచుకొని కాబోలు శ్రీ నెహ్రూ "శాంతికి స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే మన పొరుగుదేశంనుంచి వచ్చిన చిక్కుల దృష్ట్యా" దేశరక్షణ ఎర్పాట్లు అందుకు సంబంధించిన సమస్యలు అందరికీ అవగాహనమైనవన్నారు. ఇంకా ఇలా చెప్పారు:

"ఇక ఈ నాడు అందులోను దాదాపు గత ఏడాదినుంచి, స్వాతంత్ర్యం సిద్ధించినవెంటనే ఎదుర్కొన్న వానికంటే పెద్దదిగా, దాదాపు కొత్త ప్రమాదాలను మనం ఎదుర్కొంటున్నాము. దేశం దృష్టి యావత్తు రక్షణ ఏర్పాట్లమీద కేంద్రీకరించబడింది. రక్షణ సమస్యలకు సంబంధించిన చైతన్యం పెరిగింది. ఇప్పటిదేశానికొక భారంగావుంది. ఇక ప్రభుత్వానికి బాధ్యతి వహించిన రక్షణ బలాలమీద ఇందుకు సంబంధించిన గురుతరమైన భారం వున్నమాట నిజం."

అక్సాయ్‌చిన్‌లో మరొక రోడ్డు

విరామతీర్మాన తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: లడక్‌లో అక్సాయ్‌చిన్ రోడ్డుకు పశ్చిమంగా మరొక కీలకమైన రహదారిని చైనీయులు నిర్మిస్తున్నారనే వార్తలను గురించిఆవ్యవధితీర్మానసందర్భాలలోక సభలో చర్చ తీసుకొని నిరాకరణకు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ సురేంద్ర మహంతి నేడు ప్రయత్నించి విఫలమైనారు.

దీనిని సభాపతినిరాకరించారు. చైనా భారతప్రధానులపంయుక్తప్రకటనమీద శుక్రవారంనాడు లోక సభలో ఎలాగూ చర్చ జరుగుతుంది. కనక, ఈ సమస్యను దానిలో ప్రస్తావించవచ్చునని సభాపతి శ్రీ మహంతికి చెప్పారు.

ప్రధానుల ప్రకటనపై చర్చకు కేటాయించిన రెండుగంటలు చాలవని ప్రజా సోషలిస్టుసభ్యుడు శ్రీ ఎస్. జి. గోరే వీర్యాదు చేశారు. సోషలిస్టు సభ్యుడు శ్రీ బజ్ రాజ్ సింగ్ కూడా చర్చకు హేచ్యుగ్యావధి కోరారు. ఇలా చేయడం సాధ్యపడదని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా చెప్పారు.

కార్లు కాజేయబోయిన జర్నలిస్టు

ఢిల్లీలో స్విస్‌వ్యక్తి అరెసు

న్యూఢిల్లీ ఏప్రిల్ 26: రెండు కార్లను కాజేయటానికి ప్రయత్నించడనే ఆరోపణపై స్థానిక పోలీసులు ఆదివారం రాత్రి ఒక విదేశీ జర్నలిస్టును అరెసు చేశారు.

ఇతని పేరు వాఫ్‌రాడ్ ఆల్‌ఫ్రెడ్ డార్ రస్యాలో పుట్టాడు జర్మన్ భాష మాట్లాడతాడు. స్విట్జర్లాండ్‌లోను మూడు పత్రికలకు ప్రత్యేక విలేఖరిగా పనిచేస్తూంటూ ఇక్కడ వుంటున్నాడు ప్రత్యేక విలేఖరులకు భారత ప్రభుత్వం సమకూర్చుతున్న విశేష సౌకర్యాలను పొందుతున్నాడు.

ఇతనిని నేడు మేజస్ట్రేటు ముందు హాజరు పరచగా, వారు 30 వ తేదీవరకు ఇతనిని పోలీసులు అధీనంలో వుంచవలసిందిగా ఉత్తరువు చేశారు.

జన్మదినంనాడు పదచ్యుతి

దక్షిణ కొరియా రిపబ్లిక్ 12 సంవత్సరాల క్రితం ఏర్పడినప్పటినుంచి దాని అధ్యక్షుడుగా వుంటున్న 85 సంవత్సరాల వృద్ధుడు, అమెరికాలో విద్యాబుద్ధులు గడించిన ఉద్దండుడు డాక్టర్ శ్రీ సింగ్‌మన్ రీ జన్మదినంనాడే ఆ పదవినుంచి వైదొలగారు. దేశంలో అల్లరులు తీవ్రమై విజృంభించగా ఆయన తన పదవికి రాజీనామా యిచ్చారు. నెల్లాళ్లపాటు విద్యార్థులోకం సాగించిన ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో మొత్తం 145 మంది ప్రాణాలు కోల్పోయారు; 766 మంది తీవ్రతరగాయాలైనారు.

నేడు పోలీసులు ప్రదర్శకులపై తిరిగి కాల్పులు జరపగా అక్కడక్కడే 12 మంది మరణించారు; 12 మంది గాయపడ్డారు.

క్రిందటినెల జరిగిన ఎన్నికలలో రీ (క్రైస్తవ మతస్థుడు) నిజమైన ఘాతుకాలు సాగినట్లు మేధావులు, విద్యార్థులు విమర్శించారు. ప్రజలు కోరే పక్షంలో రాజీనామా యిచ్చేందుకు తాను సిద్ధమని రీ ఇంతకుముందు ప్రకటించారు. ఈయన కొరియా రాజ

(2 వ పేజీ చూడుడు)

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సోవియట్ చిత్రకోరులు రచించిన భారతీయ చిత్రప్రదర్శనకు మొన్న 22 వ రాజధానిలో ప్రారంభోత్సవం జరిపారు.

సింగ్‌మన్ రీ రాజీనామా: అనుచరుల పరారీ

ప్రజోద్యమం విజయం: కొత్త పాలకుల ఎన్నికకు యత్నం

సియోల్, ఏప్రిల్ 26: దక్షిణ కొరియా అధ్యక్షుడు డాక్టర్, సింగ్‌మన్ రీ తన పదవికి రాజీనామా యిచ్చినట్లు నేటిరాత్రి బాగా ప్రొద్దుపోయాక అధికార ప్రకటన వెలువడింది. ఇది ప్రజా విజయమని సైనిక శాసనం ప్రధాన నిర్వహణాధికారి జనరల్ సాంగ్ యో బాన్ ప్రకటించారు.

రాజీనామాకు ముందు రీ భవనాన్ని ఐదులక్షలమంది చుట్టుముట్టి ఆయన శిలా విగ్రహాన్ని తొలగించి, వీధులవెంట ఈడ్చి ఉమ్మివేశారు. రీ ఎచ్చటికో పరారీ అయినట్లు వదంతులు వ్యాపించినవి కాని అవి నిజంకాదని అధికారవర్గాలు పేర్కొన్నవి. ఆయన పార్టీ నాయకులు చాలామంది కోమింటాంగ్‌కు పరారైనారు. వారి యిళ్ళను ప్రదర్శకులు తగులబెట్టారు.

కొత్త అధ్యక్షుని ఎన్నికకు, కొత్త మంత్రివర్గ నిర్మాణానికి కృషి జరుగుతున్నది.

సైనిక శాసనం పడలించిన వాలుకు దక్షిణ కొరియన్ నగరాలలోను తిరిగి సైనిక శాసనం పూర్తిగా అమలు పరిచారు.

అంతర్జాతీయ అజ్ఞాయిషీలో దశలవారీగా నిరాయుధీకరణ

కాలనిర్ణయం తగదని కమ్యూనిస్టులకు పాశ్చాత్యుల ఎదురు ప్రతిపాదనలు

జినీవా, ఏప్రిల్ 26: సమర్థమైన అంతర్జాతీయ అజమాయిషీకింద నిరాయుధీకరణ సమగ్రంగా అమలు జరపటానికి దశరాజ్య నిరాయుధీకరణ సమావేశంలో పాశ్చాత్యులు నేడు వాలుసవరణలను సమర్పించారు.

ఫ్రెంచి ప్రతినిధి యం. జాల్బ్ మాక్ ఈ క్రింది సవరణలను సమర్పించారు:

1. నిరాయుధీకరణను దశలవారీగా నిర్వహించాలి. ఈ విషయంలో ఖచ్చితంగా కాలనిర్ణయం చేసే విలువలేనప్పటికీ సాధ్యమైనంత శీఘ్రంగా ప్రతిదేశము దీనిని పూర్తి చేయాలి.

2. ఒక దేశంగాని, లేదా కొన్ని దేశాలతో కూడిన ఒక వర్గంగాని, ఏ సమయంలోను, సైనికంగా పుంజుకోగలిగినప్పటికీ, అందరికీ ఒకేవిధంగా శాంతిభద్రతలు ప్రసరిల్లేవిధంగాను అస్త్రాలు, సేనదిళ్ళ సాంప్రదాయకమైన అస్త్రాలు సమస్థితిలో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి;

3 విశ్వరాజ్య సమితికి లోబడిన ఒక అంతర్జాతీయ నిరాయుధీకరణ సంస్థద్వారా ప్రపంచవ్యాప్తంగా నిరాయుధీకరణ చర్యలను సమర్థంగా అదుపు చేయాలి.

4. నిరాయుధీకరణ చర్యల విషయమై, వాటి సత్వర ఆచరణ, అజమాయిషీలకు అనుగుణంగా, క్రమపద్ధతిలో రాయబారాలు జరగాలి.

కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్, అమెరికాల పేరుమీదుగా ఈ పాశ్చాత్య ప్రతిపాదన సమర్పించబడ్డది.

ఏప్రిల్ 8 న కమ్యూనిస్టువర్గం ప్రతిపాదించిన అయిదు ప్రాతిపదిక సిద్ధాంతాలకు ప్రతిగా పాశ్చాత్యులు ఈ సవరణలను పేర్కొన్నట్లు రాజనీతి పరిశీలకులు భావిస్తున్నారు.

వాలుతేల్చిలో నిరాయుధీకరణను ముగించాలని కమ్యూనిస్టులు ప్రతిపాదించి ఉన్నారు.

విశాఖపట్నంకు మాచ్‌ఖండ్ రికార్డుల తరలింపు

ఒరిస్సా ఆక్షేపణకు ఆంధ్రప్రభుత్వం జవాబు

భువనేశ్వరం, ఏప్రిల్ 26: ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రతించకుండా మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన కొన్నిరికార్డులను మాచ్‌ఖండ్‌లోని సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయమునుండి విశాఖపట్నమునకు తరలించినట్లు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ భింజ్ దేవ్ ఇవాళ ఒరిస్సా శాసనసభలో చెప్పారు.

ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానముఇస్తూ మాచ్‌ఖండ్‌లోని తమ కార్యాలయంద్వారా ఈ సంగతి తెలియవచ్చిందని మంత్రి అన్నారు.

మాచ్‌ఖండ్ విద్యుత్ మండలమును రద్దుచేసి మిగిలిన పనిని విశాఖపట్నం సర్కిల్‌కు తొడించినందున పరిపాలనా సౌకర్యముకోసము రికార్డులను మార్చినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు తెలియజేసినట్లు, అయితే ఒరిస్సా ప్రభుత్వము ఆక్షేపించినందున ఈ తరలింపు ఆపివేయబడినట్లు ఒరిస్సామంత్రి తెలియజేశారు.

"ఒరిస్సా ప్రభుత్వముతో సంప్రతించకుండా రికార్డులను కదిలించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధికారం లేదు. ఉభయప్రభుత్వాల మధ్య జరిగిన పత్రవ్యవహారాలను పరిశీలించి ప్రధానమైన నిర్ణయాలన్నింటినీ కంట్రోలుబోర్డుముందు వుంచాలి. ఇది ప్రధానమైన నిర్ణయం అయినందున బోర్డుముందు వుంచివుండవలసింది. హైదరాబాద్ వెళ్లి ఈ విషయాన్ని గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సంప్రదిస్తాను" అనికూడా విద్యుచ్ఛక్తి మంత్రి చెప్పారు.

నానావతి విషయంలో గవర్నరు ఉత్తరువు

మే 2 న సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: కమాండర్ నానావతి విషయంలో బొంబాయి గవర్నరు చేసిన వుత్తరువు సక్రమమైనదా కాదా అనే విషయంపై సుప్రీంకోర్టువారు మే 2 నజరుగుతుంది.

సమిష్టి బొంబాయి రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా

చవన్ వీడ్కోలు విందు: అహమ్మదాబాద్‌కు డా. జీవరాజ్ మెహతా ప్రభృతుల ప్రయాణం

బొంబాయి, ఏప్రిల్ 26: మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు మరో నాలుగురోజుల్లో ఏర్పడనున్న సందర్భంలో శ్రీ వై. బి. చవన్ నాయకులుగా ఉన్న బొంబాయి మంత్రివర్గం, గవర్నర్‌కు నేడు తన రాజీనామా సమర్పించింది.

గవర్నర్ ఈ రాజీనామాను ఏప్రిల్ 30 అర్ధరాత్రినుంచి ఆమోదించినట్లు అధికార ప్రకటన ఒకటి పేర్కొన్నది.

తొలిమహారాష్ట్రమంత్రివర్గం మే 1 న మధ్యాహ్నం ఇక్కడ ప్రమాణస్వీకారం చేస్తుంది.

రాజీనామా సమర్పించటానికి ముందు శ్రీ చవన్ తన మంత్రులకు వీడ్కోలు విందు చేశారు. ముఖ్యమంత్రి గృహం వద్ద ఏర్పాటైన ఈ విందుకు గవర్నర్ శ్రీ ప్రకాశ్ ప్రభుత్వ కార్యదర్శులు హాజరైనారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా నియుక్తులైన డా. జీవరాజ్ మెహతా బొంబాయి మంత్రివర్గంలోని గుజరాత్ మంత్రులు రేపు అహమ్మదాబాద్‌కు బయలు దేరుతున్నారు.

స్థానికాధికార నియోజకస్థానాలు

ప్రజాప్రాతినిధ్య చట్టం సవరణ: లోక్‌సభ సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 జిల్లా పరిషత్తులను స్థానికాధికార నియోజకస్థానాలుగా పరిగణించటానికి వీలుగా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించేందుకు వుద్దేశించిన బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్తులూ ఉత్తరప్రదేశ్‌లో అంతరిం జిల్లా పరిషత్తులూ వున్నాయి. ఈ యీ రాష్ట్రాల శాసన పరిషత్తులకు జరిగే ఎన్నికల సందర్భంలో ఈ పరిషత్తులు కూడా స్థానికాధికార నియోజకస్థానాలుగా వుండేటందుకు వీటిని 'జిలాబోర్డులు'గా పరిగణించాలని ఈ బిల్లు నిర్దేశిస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లోని అంతరిం జిల్లా పరిషత్తులలో వుద్యోగ రీత్యా సభ్యులు గావుండేవారికి కూడా ఈ ఎన్నికలలో పాల్గొనే అవకాశాన్ని ఈ బిల్లు కలిగిస్తున్నది. ఇట్లా ఉద్యోగులకు కోటు చేసే హక్కు ఇప్పటి పరిపాలనలో కిరాణకీయాలు ప్రవేశిస్తాయని చాలామంది విమర్శించారు.

నాగార్జునసాగర్ భూసారసంరక్షణకు పరిశోధనా విభాగం

హైదరాబాద్, ఏప్రిల్ 27: నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 1960-61 లో భూసార సంరక్షణకు పరిశోధనా ఉపవిభాగము నొకదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మంజూరు చేశారు. ఇందు నిమిత్తము ఆవృత ఖర్చు క్రింద రు 68,270 లు, అనావృత ఖర్చులక్రింద రు23,500 లు మంజూరు చేశారు.

అల్లరిమూకల వ్యధ: ఆడపిల్లలకు రక్షణ

—పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 26: ఆడపిల్లలను రోడ్డుమీద రంగేలా అల్లరినుండి తప్పించే నిమిత్తము నగరంలోని ఆడపిల్లల పాఠశాలలు, కళాశాలలవద్ద ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు జవాన్‌లను వుంచదలచారు.

గతకాలంలో పాఠశాల ఆడపిల్లకు విద్యార్థులకు గూండాలు అల్లరి ఎక్కువగా ఘర్షణలు ఫిర్యాదులు అందినందున పోలీసు అధికారులు ఈ ఏర్పాటు చేస్తున్నారు.

పోలీసు కమిషనర్ శ్రీ బి. యస్. కల్యాణరావు ఆదేశం మనుసరించి డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. బి. రాజేశ్వరరావు గూండాలను అదుపులో పెట్టుటకు అవసరమైనట్టు దిట్టాలు చేస్తున్నారు.

పాఠశాలల గర్ల్స్ పోలీసులను నియమించ మేగాక పోలీసు దళము ఒకటి సదా తిరుగుతూ ఆడపిల్లలను కనిపెట్టి వుంటారు.

అవి సరదాఅయిన రోజులు...



అవును! మొరార్జీవారి వస్త్రములతో రయారు చేయబడిన దుస్తులు ధరించి స్కూలు, కాలేజీలలో గడపిన రోజులు చిరస్మరణీయమైనవి.
మన్నికగల మొరార్జీవారి వస్త్రములు మీకు అందమును చేకూర్చును. ఉపయోగకరమగా అది ఆకర్షణీయమైన రంగులలో లభించును.
ఆకర్షణీయమగు విభిన్న రంగులలోను, డిజైనులలోను లభించే, మొరార్జీవారి ప్రింటెడ్ పాయిల్స్, లాన్స్ మరియు పాప్లినులు ధరించుటకు మీరు మంచో యిష్టపడుతారు.
మొరార్జీవారి వస్త్రములనే కొనండి. వాటికి 89 సంవత్సరముల అనుభవము, గుణపరిశీలనకలదు.

MORARJEE GOKULDAS & CO. BOMBAY

మొరార్జీ మిల్స్,
బొంబాయి 12.

శ్రేష్ఠమైన పొగాకు
తెలికైన పొగాకు
పరిపక్వ పొగాకు
సవాలైన పొగాకు

పనామా



సరియైన పొగాకుల సరియైన సంమిశ్రమం ప్రతీ దమ్ము కొత్త ఆనందమును కలిగించును

ప్రత్యేక సంమిశ్రమ కర్తలు:
గాడ్ఫ్రే లాంగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 24.
భారతదేశమంతటి ఇష్టి పత్రికలలో గొప్ప జాతీయ సంస్థ
GODFREY LONG COMPANY PRIVATE LTD.

కావలెను

కర్నూలుజిల్లా, మార్కాపురం పంచాయతి, మూతా శిశుసంక్షేమశాలయందు పనుకు ఒక క్వాలిఫయిడ్ మోర్నుటి ఆక్షియంటు కావలెను. పర్మీసు విద్యార్హతలతో క్రింద పంతకము చేసినవారికి ఆర్జీలు 16-5-60 నేదిలోగా ముఖ్యాధికారి పంపుకొనవలెను. జీతము 41-2.61-8-85. ఇంటర్వ్యూకు వారి ఖర్చులతో హాజరు కావలెను. వివరములకు పంచాయతి కార్యాలయమునకు వ్రాసి తెలిసికొనవచ్చును. (సం) యి సర్వారెడ్డి, యగ్జిక్యూటివు ఆఫీసరు, కూర్కాపురం పంచాయతి, 25-4-60.

కడపటి ఆట

వార్తా చలనచిత్ర ప్రదర్శనము

ఈ వారంలో - మన ప్రధానమంత్రి; అనుకరింపదగ్గ ఉదాహరణం; చెప్పినట్లు: తీర్మానించుట శ్రేయస్కరా? గొప్ప మైదానములు, బజారస్, - పవిత్ర నగరం (కలర్) పరియు యిటీవలి భారతి వార్తా చిత్రాలు: పా॥ 6 గంటలకు - పిల్లల థియేటర్ (మౌంట్ రోడ్) మద్రాసు-2. ప్రవేశం 25 న॥పై॥ సోమవారం ప్రోగ్రామ్ మార్పు

DA 60/63

ఆహ్వానం

నా ఏకైకపుత్రిక కుమారి విమలాగిరిశ్రీని | నా మేనల్లుడైన చిరంజీవి నీలాద్రిరాజు

కిచ్చి 29 ఏప్రిల్ రాత్రి 12.46 గం॥లకు నా స్వగ్రామమైన చింతలపల్లి (తూర్పుగోదావరిజిల్లా) లో వివాహం జరిపించడానికి పెద్దలచే నిశ్చయింపబడింది. సమయాభావంవల్ల, అవ్యవధివల్ల నా బంధుమిత్రు లందరికీ ప్రత్యేకాహ్వానాలు అందకపోవచ్చు. అలా అందని బంధువులూ, మిత్రులూ, ఈ ప్రకటననే ప్రత్యేకాహ్వానంగా భావించి, దయతో పాణిగ్రహణ మహోత్సవంలో పాల్గొని, తమ ఆశీరక్షతలతో వధూవరులను పునీతులుగా చేసి నన్ను కృతార్థుణ్ణి చేస్తారని అభిస్తున్నాను. అల్లూరి వెంకటరామరాజు,

(పెదబాబు) 23-4 1960.

గమనిక: గోదావరి దాటటానికి నర్సాపురం రేవువద్ద నావలు వగైరాలు ఏర్పాటు చేయబడినవి.

టెండరు నోటీసు

కాకినాడ మునిసిపల్ కమిషనరుగారిచే యీ క్రింద వివరించిన పనులకు 9-5-60 తేదీ సా॥ 4 గంటలవరకు, సీలు వేసిన టెండరు దాఖలు చేసికొనబడి, అ రోజునను సా॥ 4-00 గంటలకు తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు కావలసినవారు 1960 మే నెల 7 వ తేదీ సా॥ 4 గంటలవరకు మునిసిపల్ ఇంజనీరు వారి ఆఫీసు నందరు ఫారము ఖరీదు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు కావలసినవారు ఆఫీసు పని వేళలలో, ఆఫీసు పనిదినములలో మునిసిపల్ ఇంజనీరువారి ద్వారా పొందవచ్చును. ప్రతి పనికి షెడ్యూలు 'ఏ' లోని వానితో పాటు ఒక్కొక్క అయిటమునకు విడివిడిగా రేట్లు తెలుపవలెను. టెండర్లను అంగీకరించే అధికారములవారు మునిసిపల్ కౌన్సిలు వారు. యే కారణములు తెలుపక, సదరు కౌన్సిలువారు దాఖలైన టెండర్లన్నింటిని, లేక యే టెండరు నైన నిరాకరించు అధికారము పొందియున్నారు.

క్రమ సం.	పని పేరు.	టెండరు డిపాజిటు రు.	టెండరు ఫారం వెల రు.
1.	ఎల్. ఐ. జి. హౌచ్. ప్రాంతములో మెటల్ రోడు, పైపు కంతెలను, రీటెయినింగు గోడ యేర్పాటుచేయుటకు.	610	8
2.	ఎల్. ఐ. జి. హౌచ్. లోని 50 యిండ్లకు బాత్ రూములు, మరుగుదొడ్లు కట్టుటకు	650	8
3.	కాటన్ మిల్లు గేటుకు యెదురుగా నుంచి రోడ్డునకు శ్రీరామనగర్ రోడ్ మీదుగా కొండాయి పాలెం మెయిన్ రోడ్డుతో కలిపేవరకు బి. టి. పర్పేస్ యేర్పాటు చేయుట.	590	8
4.	1960-61 సం॥ లో రోడ్లు మరామతులకు కావలసిన సామగ్రి సప్లయి చేయుట.	545	2
5.	గాంధీనగర్, సి. ఎం. పార్కులో మొక్కల పెంపకం యిల్లు కట్టుటకు.	175	1
6.	మునిసిపల్ ఆఫీసులో పశువులకు దొడ్డి కట్టుటకై ప్రహారీగోడ కట్టుట.	195	1
7.	స్పెసిఫికేషన్ ప్రకారం 50 టెట్ల కావలసి వారిని నియమించుట (మునిసిపల్ వాటర్ వర్క్సునుండి ఉచితముగా 100 ఖాళీ తారు డబ్బాలు సప్లయి చేయబడును.	10	1
8.	జగన్నాయకపురంలో మునిసిపల్ బ్రిడ్జి రోడ్ వరలు మెయిలెంటరీ స్కూలులో ఒక బిల్డింగు కట్టుట.	2 400	10

కాకినాడ మునిసిపల్ ఆఫీసు, కాకినాడ. } పి. వి. సుబ్బయ్యచౌదరి, మునిసిపల్ కమిషనరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

కేటరింగ్ యెస్టాబ్లిషుమెంట్లకు కూరగాయలు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు యీ ప్రకటన ద్వారా కోరబడుచున్నది.

వస్తువు పేరు.	నెలకు కావలసిన పరిమాణము.	చెల్లించవలసిన బయానా సొమ్ము.	కాంట్రాక్టు కాలము.
కూరగాయలు (AGMARK వకు ప్రాధాన్యతకలదు)	ఒక్కొక్కటి 11 వీపులు గల 220 టన్నులు	రు. 900	1-6-1960 నుండి 6 నెలలు

2. టెండర్లు నిర్ణయించిన ఫారములో దాఖలు చేయవలెను. సదరు టెండరు ఫారము 1 టికి రు. 5/- వంతున (అయిదు రూపాయలు మాత్రం) వ్యయముగా లేక మనియార్డరు ద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, పార్కు టౌన్, మద్రాసు-3. వారికి, సొమ్ము చెల్లించుటకుగల కారణములు స్పష్టపరుస్తూ, చెల్లించి పొందిన రశీదు, దాఖలుచేసి యీ క్రింది సంతకందారు ఆఫీసునుండి, సదరు ఫారములు పొందవచ్చును. ఒకే టెండరు ఫారములో రెంటికి లేదా మేరెకి ఒక దానికి కొటేషన్ పంపవచ్చును.

3. టెండరు ఫారములు ఇతరులకు మార్చుటకు వీలుగాదు. ఈ ఫారములు 2-5-60 తేదీ మధ్యాహ్నము 3 గం॥ల తరువాతనుండి విక్రయింపబడవు.

4. ధరావత్తు సొమ్ము రు. 150 చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి రొకముగా లేక మనియార్డర్ మూలంగా 7-5-60 తేది మ॥ 3 గం॥లకు మించక చెల్లించవలెను.

5. టెండర్లు 14-5-60 తేది మ॥ 3 గం॥ల లోగా దాఖలు చేయవలెను. సదరు టెండర్ల వెంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఒరిజినల్ లో పంపవలెను. మరియు టెండర్లు బ్యాంకు రిఫరెన్సుగాని లేక కంట్రాక్టు పనులు సక్రమముగా జరుపగల సామర్థ్యమునకు ఋజువుగాని చూపవలెను.

6. తక్కువ టెండరు అంగీకరించుటకుగాని, లేక యేయితర టెండర్లనైన అంగీకరించు భాధ్యతగాని ఈ అడ్మినిస్ట్రేషన్ వారి భాధ్యత వహింపరు. మరియు యే టెండర్లనైన నిరాకరించినందుకుగాని, లేక అంగీకరించినందుకుగాని కారణము తెలుపగల బాధ్యతకూడా అడ్మినిస్ట్రేషన్ వారు వహింపరు. యే ఒక కంట్రాక్టునైన భాగములుగా అంగీకరించుటకు, ఒకరికంటే హెచ్చుమందికి ఒకే కాంట్రాక్టు యిచ్చుటకు వీరికి అధికారం కలదు.

7. కావలసిన యితర వివరములు యీ క్రింది సంతకందారునుండి పొందవలెను.

మద్రాసు-3, 20-4-60. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

కడపటి ఆట

వార్తా చలనచిత్ర ప్రదర్శనము

ఈ వారంలో - మన ప్రధానమంత్రి; అనుకరింపదగ్గ ఉదాహరణం; చెప్పినట్లు: తీర్మానించుట శ్రేయస్కరా? గొప్ప మైదానములు, బజారస్, - పవిత్ర నగరం (కలర్) పరియు యిటీవలి భారతి వార్తా చిత్రాలు: పా॥ 6 గంటలకు - పిల్లల థియేటర్ (మౌంట్ రోడ్) మద్రాసు-2. ప్రవేశం 25 న॥పై॥ సోమవారం ప్రోగ్రామ్ మార్పు

DA 60/63

సింగ్మన్ రీ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

పంతానికి చెందినవారు కూడా.

రీ రాజీనామా ప్రకటనను సేవలర్ అసెంబ్లీ గోడపై తగిలించిన తరువాయే ప్రజలు అపంద తన్నయత్వంలో వీధులలో వృత్యాలు చేశారు; హర్ష నినాదాలు చేశారు.

నాయకుల, పోలీసుల పరారీ

ప్రజానిరసనకు గురైన లీ కీ పూంగ్ (ఈయన ఉపాధ్యక్షుడుగా ఈమ్యా ఎన్నికైనాడు) రాజీనామా యిచ్చినట్లు కూడా డాక్టరీ ప్రకటించారు నిన్న ఆయన భవనాన్ని ఉద్రిక్త ప్రదర్శకులు నేలమట్టంచేశారు. వారిపై పోలీసులు కాల్పులు జరుపగా పలువురు నిహతులైనారు; తొమ్మిదిమంది క్షతగాత్రులైనారు.

ప్రజా నిరసనకు గురైన పోలీసు అధికారులు పరారీకాగా విద్యార్థి నాయకులూ, విద్యార్థులపై కాల్పులు జరపనిరాకరించిన సైనికులు ఎక్కడైనిమోల్ లో శాంతి భద్రతల బాధ్యత వహించారు. రీ నాయకత్వంలో కలిబరల పార్టీ ముఖ్యులు చాలా మంది కూడా పరజెళాలకు పిక్కబలం చూపారు లీకి పూంగ్, హనహిహుహ్ వంటి రీ "కుడి భుజాల" అచూకీ తెలియలేదు.

ఆయ్యతుని భవనంపై రెండు హెలికాప్టర్లు పతితం విహరిస్తూ వున్నందున డాక్టరీ పరారీ అయినట్లు వదంతులు వ్యాపించినవి. అది నిజం కాదని రీ తన భవనంలో నే వున్నాడని ఆయ్యతుని ప్రతినిధి ఒకడన్నాడు.

నేటి ఒక్క రోజు అలజడులలో 15 మంది మరణించారని, 178 మంది గాయపడ్డారని అధికార ప్రకటన వెలువడింది

డాక్టరీ రీ తాను అధ్యక్షుడ పదికి రాజీనామా ఇచ్చినట్లు ప్రకటించినా పేర్కొత్తి అయ్యతుని ఎన్నిక నిరసించగల వలసిందని భాగ్యతకల అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

ఇంతకు ముందు జరిగిన సేవలర్ అసెంబ్లీ సమావేశంలో రీ రాజీనామా యిచ్చి తిరాలని కొత్తగా స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు జరిపించాలని, ప్రధాని పాయకత్వంలో కార్యనిర్వహణాధికారం వహించగల వ్యవస్థ ఏర్పాటుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

సేవలర్ అసెంబ్లీ తనంత తానుగా రద్దయిపోయేందుకు కూడా తీర్మానించబడింది.

ప్రభుత్వ పక్షంవారు చాలా మంది పరారీ అయినందువల్ల నేడు సేవలర్ అసెంబ్లీలో కోరం పెద్ద సమస్య అయిపోయింది.

ఉద్యోగులు కావలెను

పెంకు రు. 70+40 పై 18 పై వయసు మెట్రిక్ లోపు, పైవారు, చిత్తరంజన్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాద్-1 కు రు. 2 M.O. పంపి రూల్సు పొందాలి. ఇంటర్ వ్యూ చార్జీలివ్వబడును. పరీక్షకు హాజరైనవారున్నూ అర్హులు త్వరపడాలి.

కుటీర పరిశ్రమలు

వివిధలాభసాటి ఘటనపరిశ్రమలపూర్తివివరములు అందుకు అవసరమైనముడిపదార్థములు యంత్ర పరికరాలు లభించే ప్రదేశములు తెలుపబడి యున్నపుస్తకాలు పుస్తకం. ధర రు.8. పోస్టేజి రు. 1. Cottage Industry (A M. 162) Post Box 1262, Angoori Bagh, Delhi.

కావలెను

ఒక తెలుగు పండిట్ స్త్రీ, ఒక తెలుగు - హిందీ కంబైన్డు పండిట్ స్త్రీ క్రింది తరగతులకున్నూ ఫిజిక్సులేక మిస్ట్రీలో ఇడి ఉపాధ్యాయినియు కావలెను కొత్త స్కీములు అవలంబించి పేపరులు పాత స్కీములో ప్రకారమే జీతాలు యివ్వబడును. (2) ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్యులేషన్ పరీక్ష అయిన లేక పూరిచేసికొన్న బాలికలనుండియు యే సబ్జెక్టులోగాని రీ మార్కులకంటే తక్కువ కాకుండాను, మొత్తము మీద 15 మార్కులు తగ్గి ఫెయిలయిన బాలికలనుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి. వయోపరిమితి, ప్రవేశమునాటికి 15 సం॥లకు పైగా వుండాలి. దరఖాస్తులు తీసికొనుటకు ఆఖరు తేదీ 25-6.60 లేక ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలు ప్రకటించిన తేదీకి దరిమిలా ఒక వారంలోగ దరఖాస్తులు అందవలెను.

మేనేజరు అండ్ కరస్పాండెంటు. పి. బి. ఎం. జూబిలీ సెకండరీ అండ్ ట్రెయినింగుస్కూలు ఫాగ్ పుమెన్, కాకినాడ. (తూ॥ గో॥ జిల్లా)

వేలం నోటీసు

గూడూరు మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆథారిటివారిచే 10-5-60 తేదీ ఉదయం 9 గంటలకు హెడ్ వర్క్సువద్ద ఉపయోగములేని పాతగ్యాస్ యంజనులు వారికి చెందిన పరికరాలున్నూ, ఉపయోగములేని యితర యినుపసామానులు వేలం వేయబడును. హెచ్చు పాటదారునికి సామానులు అమ్మబడును వేలము ప్రారంభించుటకు పూర్వము ఒక్కొక్క పాటదారు రు. 200/- నగదు బయానాసొమ్ము క్రింద చెల్లించవలెను. యితర వివరములు మునిసిపల్ ఆఫీసునుండి, పనిచేయు దినములలో ఉ॥ 10 గంటలనుండి సా॥ 5 గంటల లోగా తెలుసుకొనవచ్చును.

(సం) జి. శేషేంద్రశర్మ, మునిసిపల్ కమిషనర్, గూడూరు.

క్రీడారంగం

ఫ్లాఫర్డ్ ఫుట్ బాల్ కప్:

తుదిపోటీలో హైదరాబాద్ పై హౌరా యూనియన్ గెలుపు

కలకత్తా రక్షణశ్రేణి ఆటగాళ్ల ప్రజ్ఞ

బెంగుళూరు, ఏప్రిల్ 26: కలకత్తా ఫుట్ బాల్ జట్టు హౌరాయూనియన్ నిరుటి విజేతలైన హైదరాబాద్ అసోసియేషన్ ఫుట్ బాల్ టీమును 2-1 గోలులతో ఓడించి ఫ్లాఫర్డ్ ఛాలెంజి కప్పును చేజిక్కించింది. ఆరంభం నుంచి అంతవరకు రసవత్తరంగా వాగిన ఈ పోటీలో కలకత్తా రక్షణశ్రేణి అద్భుత శక్తియుక్తులను ప్రదర్శించింది.

తాత్కాలిక గవర్నరు శ్రీ మంగళదాస్ పక్కాసా విజయులయినవారి పారితోషిక శ్రీ పోషకు ట్రోఫీ బహూకరించారు. 15 వేలమందికి పైగా ప్రేక్షకులు ఈ ఫైనలు పోటీని తిలకించారు

పోటీ ఆద్యంతం అమిత వేగంతో ఉత్సాహభరితంగా సాగింది. ఆట అన్ని శాఖలలోను ఆధిక్యతా నిరూపించుకొన్న హౌరావారు గెలుపొందడం సమంజసంగానే కన్పించింది నిరామ సమయానికి ముందు కలకత్తా జట్టు సర్వాధిపత్యం వహించింది ఈ సమయంలో నే రెండ పార్శ్వసెంటర్ ఫార్వర్డ్ దామోదరవీ యుక్తిగా అందించిన బంతిని అవుట్ సైడ్ లెఫ్ట్ ఫటర్జీ తీసుకొని రెండు గోలులు కొట్టారు. హైదరాబాదు ఆటగాళ్లు కూడా తిరుగు ఒతిడి తెచ్చినారు. కలకత్తా గోల్ కీపర్ కొరార్ తెలివిగా బంతిని అపగలిగారు. పాలే (జూనియర్) కొట్టిన దూరపు ప్యాసులో పురోగమించాడు కా॥ హౌరా డిఫెండర్లు హైదరాబాదు పురోగామి శేడివారిని ఎక్కడికక్కడ నిలిపివేశారు

విరామ సంతరం హైదరాబాదుజట్టు ద్విగుణీకృత శక్తితో విజృంభించింది హౌరా ఫార్వర్డ్లు ఆలస్యం చెయ్యడం తమకు గోలు కుండా చూసుకోవడం అనే ఎత్తుగడతో వ్యవహరించారు కలకత్తా రక్షణశ్రేణిలోని పాల్ జే, ఇమాంలు ధైర్యసాహసాలతో హైదరాబాదు ఫార్వర్డులను ఎదుర్కొని వారి ప్రయత్నాలను విఫలం చేసివేశారు. మరి వాలుగు నిమిషాలకు ఆట ముగియునన్నదనగా కలకత్తా గోలుమందు గుంపులో చిక్కుకొన్న బంతిని హైదరాబాదు బెట్ సైడ్ లెఫ్ట్ కయ్యూమ్ తెలివిగా లాగితీసి గా అది గోలు వలలోకి దూసుకుపోయింది, ఇక మిగిలిన వాలుగు నిమిషాలలో ఇంకొక్క గోలు చేయాలని హైదరాబాద్ ఆటగాళ్లు అనుకుంటం ప్రశ్యం సృష్టించారు కాని కలకత్తా గోలు రక్షకుడు కరార్ వీరడై నిలచి కలకత్తాను ఓటారు విజయం సాధించి పెట్టారు.

పైటిరాష్ట్రాలటీములు పాల్గొంటితో సహా మొత్తం 69. ఈ సంవత్సరం పోటీలలో పాల్గొన్నవి.

ఫైనలు పోటలో పాల్గొన్న ఆటగాళ్ళు పేర్లివి.

హౌరా యూనియన్ కరార్; ఎన్. జే ఎన్. బెర్జీ, ఘోష్; ఇమాం. చక్రవర్తి. కన్నియన్, బి. ముఖర్జీ, దామోదరన్, రామన్, భటర్జీ.

హైదరాబాదీ ఎలెవన్. పలి; యెయిన్ చంద్ అప్జల్ సాలే (జూనియర్) కృష్ణదాస్ గఫర్ ఖయ్యూమ్ పాలే (సీనియర్) ఘోస్ అస్కారీ అబ్దుల్లా,

జకర్తాకు భారత ఫుట్ బాల్ జట్టురాక

జకర్తా ఏప్రిల్ 26 30 వ తేదీన ఇండోనీసియాలో ఒలింపిక్ ఫుట్ బాల్ పోటీ జరిపే నిమిత్తం భారత ఫుట్ బాల్ జట్టు విరమించాలో నేటి వునకు మిక్కడకు వచ్చింది.

ఏప్రిల్ 14 వ తేదీన భారత ఇండోనీసియాలకు జరిగిన మొదటి మ్యాచీలో భారత్ 4-2 గోలులతో గెలుపొందింది ఈ రెండవ మ్యాచి ఫలితంపై అసలు ఒలింపిక్ పోటీలలో పాల్గొనే అర్హత భారతజట్టానికి వున్నదాలేదో నిర్ణయమౌతుంది.

హైదరాబాద్ పూర్వ విద్యార్థుల జట్టు గెలుపు

కోయంబత్తూరు, ఏప్రిల్ 25 యూనివర్సల్ క్రికేషన్ క్లబ్ ఫుట్ బాల్ టూర్నమెంట్ మొదట పరుప ఆటలో హైదరాబాదు సిటీ కాలేజి పూర్వ విద్యార్థుల ఫుట్ బాల్ జట్టు, తిరుచినాపల్లి స్టూడెంట్స్ క్లబ్ జట్టును 4-2 గోలులతో ఓడించింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జోహార్ కప్ బహూకరిస్తారు.

హాలెండుపై భారత్ గెలుపు

కాంట్రాక్ట్ బ్రిడ్జి పోటీలు: మరికొన్ని ఫలితాలు

టూరిన్, ఏప్రిల్ 25 కంట్రాక్ట్ బ్రిడ్జ్ ఒలింపిక్స్‌లో నేడు రెండవ గ్రూప్ వారికి జరిగిన పోటీలో భారత్ హాలెండును 52-35 ఓడించివేసింది. అయితే తర్వాత స్వీడెన్ భారత్ పై 61-19 తో గెలుపొందింది. నిన్న డెన్మార్క్ భారత్‌ను 53-36 తో ఓడించింది.

ఇప్పటికి బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీలు వరుసగా ఒకటవ, రెండవ, మూడవ గ్రూపులలో ప్రథమస్థానం వహించి వున్నవి

ఫిలిప్పీన్స్ ఆధిక్యత డేవిస్‌కప్ పోటీ: మరొక మ్యాచి ఫలితం

మనిలా, ఏప్రిల్ 26. డేవిస్ కప్ టెన్నిస్ తూర్పుమండలం పెమిఫైనల్ పోటీలో ఫిలిప్పీన్స్ జపాన్‌పై 2-1 మ్యాచీలతో ఆధిక్యత సంపాదించింది. నేడు జరిగిన డబుల్స్ మ్యాచీలో డెయిరోజోస్‌లు (ఫిలిప్పీన్స్) ఇషిహరో, నాగసాకీలను (జపాన్) 6 2. 7-5 గేములతో ఓడించారు. అంతకు ముందు జరిగిన రెండు సింగిల్స్ పోటీలలో జపాన్ ఒకటి, ఫిలిప్పీన్స్ ఒకటి గెలుచుకొన్నది.

మిగిలిన రెండు సింగిల్స్ మ్యాచీలు రేపు జరుగుతవి.

రుమేనియాపై పోలెండు గెలుపు

ఏప్రిల్ 25 వ తేదీన బుకారెస్టులో డేవిస్‌కప్ ఐరోపామండలం పోటీలో పోలెండు రుమేనియాను 3-2 మ్యాచీలతో ఓడించింది.

ప్రేమ్‌జిత్‌పై తీవ్రచర్య

కలకత్తా, ఏప్రిల్ 26 భారత డేవిస్‌కప్ ఆటగాడు శ్రీ ప్రేమ్‌జిత్ లాల్ 1960 మార్చి 26 వ తేదీనుంచి ఆరు నెలపాటు ఎ ఒ ఇన్ టోర్నమెంటులోను పాల్గొనకుండా కెంగాల్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆయనను డిబార్ చేసింది.

ఒకపోటీలో రిఫరీతో అమర్యాదగా ప్రవర్తించినందుకు ఆయనపై పై చర్య తీసుకొన్నారు.

సంగ్రహవార్తలు

ఏప్రిల్ 26 వ తేదీన కోయంబత్తూరులో జోహార్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంటులో బెల్లింగ్టన్ జట్టు మద్రాసు రెజిమెంటల్ సెంటర్, హైదరాబాద్ టీము సిటికాలేజి ఓల్డ్ బాయిస్ ఫుట్ బాల్ క్లబ్బును 2-0 గోల్సులతో ఓడించి క్వార్టర్ ఫైనలకు చేరుకొన్నది.

సికిందరాబాద్ లోని పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతున్న కుటేషి మెమోరియల్ హాకీ టోర్నమెంటులో ఆల్విన్ స్పోర్ట్స్ క్లబ్, రైల్వే రిక్రియేషన్ క్లబ్బును 3 0 గోలులతో ఓడించి సెమిఫైనల్ చేరుకొన్నది.

పోలార్ స్టార్ ఎథ్లెటిక్ కప్

విశాఖపట్టణం, ఏప్రిల్ 26 శ్రీరామనవమి సందర్భంగా యిక్కడ ఇటీవల జరిగిన రంగాలంకరణ పోటీలో పోలార్ స్టార్ అథ్లెటిక్ క్లబ్ వారు ప్రథమబహుమతి పొందారు. పరుగు యూనియన్ నుంచి వీరి ఛాలెంజ్‌ను గెలుచుకొంటున్నారు వీరి సంపత్సరం నిర్మించిన నేటి పెడల్పు 60 అడుగులు; ఎతు 50 అడుగులు.

విజయవాడ హైస్కూలు ఆటల పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 25: స్థానిక ఎ. కె. టి. పి మునిసిపల్ హైస్కూల్ వార్షిక ఆటల పోటీలలో నెగ్గినవారికి మొన్న సాయంకాలం శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు బహుమతులను ఇచ్చారు.

ఈ క్రిందివారికి ఛాంపియన్ షిప్ బహుమతులు వచ్చాయి. సీనియర్ బాలురలో కె కొండయ్య (6 ఫా.), ఎం. చంద్రశేఖరరావు (4 ఫా.), జూనియర్స్‌లో ఎం. సుబ్బారావు (6 ఫా.) దిగువ ఫారములలో జి. ఎ సుదా (3 ఫా), ఎస్ నాగేశ్వరరావు (2 ఫా) ఎస్. వెంకటేశ్వర్లు (3 ఫా) పీనియర్ బాలికలలో ఎస్. లక్ష్మీదేవి (4 ఫా), జూనియర్స్‌లో యం. రాఘవమ్మ (3 ఫా.) బహుమతులు పొందారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. వి. నారాయణమూర్తి వందనము లర్పించారు. (స్వ. వి.)

ప్రాథమికోపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం

గుంటూరు, ఏప్రిల్ 16: ఇటీవల ఇక్కడ శ్రీ మంతెన వెంకట్రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ మహాసభల సందర్భంలో ఈ క్రింది నూతన కార్యవర్గం ఎన్నికైనది

శ్రీ గోపరాజు రామచంద్రరావు అధ్యక్షులు, (శ్రీయుతులు బి. హెచ్. రామచంద్రరావు, ఎ. రామమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ శంకర కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అచలరెడ్డి సంయుక్త కార్యదర్శి. శ్రీయుతులు ఎ వి, లక్ష్మీపతి, సి. హెచ్. రామమూర్తి, వి. శాస్త్రుల్, టి. జ్ఞానానందం, కార్యవర్గ సభ్యులు కార్యవర్గంలో మిగతా స్థానాలను ముఖ్యమంత్రి సూచనపై స్త్రీలనే ఎన్నుకొనుటకు అంగీకరించాము.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7, ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

శుక్రవారం, ఏప్రిల్ 29

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6.40 భక్తి రంజని 7-15 పి కప్పస్వామి వలిన్ 7.40 గాంధీ చర్చ (విజయవాడ నుండి రిలే) 8-15 హిం. వా. 8-30 అంబాదాస్ ఆడియాల్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 హిందీలో స్త్రీల కార్యక్రమము 1-30 గీత్ భజన్ 2 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వా. 6-15 ఉర్దూ కార్యక్రమము 7-15 గాంధీచర్చ (హిందీ) 7-30 మద్రాస్ వలె 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సుగమ్ సంగీత్ 10 మహమ్మద్ : జలతరంగ్ 10-10 అంబాదాస్ ఆప్టే-ఖయాల్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 1 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ 1-30 ఎ వలె 2 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ 2-30 వాతావరణ సూచన.

(30.12 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7 30 ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9 30 ఎ వలె 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6 30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీ చర్చ, 8 15 హిం. వా.

మ॥ 11-50 మహేంద్రవాడ సాపన్నశాస్త్రి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహేంద్రవాడ సాపన్నశాస్త్రి, 1-30 సుగమ్ సంగీత్, 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మద్రాస్ వలె, 9-15 యంత్రబలం 9 30 హైదరాబాద్ నుంచి రిలే, 9-45 మహేంద్రవాడ సాపన్నశాస్త్రి 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుదిప్పాడలిగళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తమిళ వా 7-30 తిరుచ్చిరిలే 8 మధుర సంగీతం

మ॥ 1 మాదరీ నిగప్పి 1 30 గాన మంజరి 1-40 హిం వా 1-50 గీతమంజరి 2 తి వా 2-10 వాతావరణ సూచన

సా॥ 5-30 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 5-45 గాంధీ చర్చ (ప్రసంగము (తమిళము) 6-10 భజన్ ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళము) (తిరుచ్చినుండి రిలే) 7-15 తి వా 7-30 షేక్ చిన్న మౌలా సాహెబ్ నాదస్వరం 9 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 లలిత సంగీతం 9-45 సంగీతామృతం టి. కె. రంగాచారి 10 30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

(211.8, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ప్రసార సమాప్తి 1-00 కదంబం 1-40 గాన మంజరి 2-00 మధురగీతం.

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5 50 స్థానిక ప్రకటనలు 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 టి. ఎస్. రామస్వామిశాస్త్రి-వీణ 7-15 సంగీతకుల 7-30 ఎ వలె 9-15 ఆంగ్ల ప్రసంగం 9-25 వాద్య సంగీతం 9-30 జాన్ అరవైయేండ్ల అనుభవాలు-ప్రసంగం-ను మిత్రా సంపన్ పంత్ 9 45 పాశ్చాత్య సంగీతము 10-30 ప్రసార సమాప్తి.

నేపాల్ - చైనా సంబంధాలు

ఖాట్మండూ దృఢ వైఖరి

ఖాట్మండూ, ఏప్రిల్ 26: మంగళవారం నుంచి చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై, నేపాల్ ప్రధాని శ్రీ బి పి. కొయిరాలకు జరగనున్న చర్చలలో, నేపాల్ తన విధానాలలో గాని, తన హక్కులలో గాని ఏ విధమైన లొంగుబాటు, రాజీకి దిగనని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

చైనా-నేపాల్ స్నేహం ఒడంబడికపై సంతకాలు చేయాలని నేపత్యంతో చైనా ప్రధాని ఇప్పుడు ఖాట్మండూ వస్తున్నారు.

ఎవరెస్టుశిఖరంమీద చైనా హక్కులకు సంబంధించినంతవరకు "నేపాల్ హక్కులు సుస్పష్టం. దీనిని గురించి వివాదం కలదనేది అంగీకరించను" అనేది నేపాల్ ప్రతినిధుల వైఖరి కాగలదట.

మంగళవారం ఉదయం పదకొండు గంటలకు ఖాట్మండూ చేరిన చైనా ప్రధాని నేపాల్ ప్రతినిధులతో చర్చలకు గాను బుధవారం ఉదయం ఖాట్మండూ నుంచి బయలుదేరి పోఖ్రాలోయకు వెడతారు.

చైనా ప్రధానితో జరిగే సమాలోచనలలో నేపాల్ ప్రతినిధులుగా ప్రధాని శ్రీ బి పి. కొయిరాలా, విదేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. పి. ఉపాధ్యాయ, రవాణా మంత్రి శ్రీ గణేశ్‌మన్ సింగ్ పాల్గొంటారు. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ నరప్రతాప్ వారికి సహా

తూర్పు జర్మనీతో రష్యా శాంతి సంధి

పాశ్చాత్యదేశాలకు కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 25 తూర్పు జర్మనీతో శాంతిసంధి నొకదానిని కుదుర్చుకోటానికి పాశ్చాత్యదేశాలు నిరాకరించే పక్షంలో పశ్చిమబెర్లిన్ ప్రదేశానికి గల హక్కును వారు కోల్పోతారని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు మళ్లీ హెచ్చరించారు.

జర్మనీ శాంతి సంధిని గురించిన సమస్య, బలవంతానికి అంగీకారమైన ఒక పరిష్కారాన్ని అన్వేషించటంలో పాశ్చాత్యులు, తమతో కలిసి కాకపోతే, ఒక్క రష్యాయేతరమైన తూర్పు జర్మనీతో శాంతి సంధిని కుదుర్చు కుంటుందని తాము చెప్పటంలో మాట్లాడుతూ సోవియట్ ప్రధాని స్పష్టం చేసినట్లు టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది.

ఈ సంధి వాటి జర్మనీ విరణాలతిల్ల ఉత్పన్నమైన సమస్యలను, పశ్చిమ బెర్లిన్‌ను తమ ఆక్రమణలో ఉంచుకోటానికగల పాశ్చాత్యుల హక్కులను వ్యక్తీకరిస్తుందని అయన చెప్పారు.

"పశ్చిమ బెర్లిన్ జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) భూభాగంలో ఉంది. సంధి పత్రాలపై సంతకాలు చేయటంతో జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ తమ భూభాగం అంతటిపైన సార్వభౌమాధికార హక్కులను చలాయిస్తుంది.

కాబట్టి తూర్పు జర్మనీతో సంధి చేసుకోటానికి పాశ్చాత్యులు నిరాకరించేటట్లయితే వారి పట్టులోనున్న వారిహక్కులు వారికి అప్పగించని పెట్టకానిగూర్చి." అప్పుడు పశ్చిమ బెర్లిన్‌లో భూజలవాయు మార్గాల్లో ఏవిధంగాను వారు ప్రవేశించలేదు. సహజంగా వారికి హక్కులు ప్రమే పోతుంది" అని శ్రీ కృశ్చేవ్ విశదీకరించారు.

పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర నగరంగా మార్చటానికి సోవియట్ యూనియన్ సూచించిన ప్రతిపాదనలో పాశ్చాత్యులకు అసంతృప్తి కలిగినదని తమకు కనిపించటంలేదని అయన తెలిపారు. ఈ అంశం పశ్చిమ బెర్లిన్‌లో జరుగనున్న అధినాయక సభలో చర్చకు వస్తుంది.

అమెరికా విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 25: బెర్లిన్‌పై శ్రీ కృశ్చేవ్ ప్రసంగపాఠం తమ కింకా చేరలేదంటూ, బెర్లిన్‌లోగూడిన జర్మనీ ప్రజాస్వామ్యరాజ్యం విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్, ఉపమంత్రి శ్రీ డగ్లస్ డిల్లాన్‌లు, తమ ఇటీవలి ప్రసంగాలలో స్పష్టం చేసివున్నారని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ చెప్పారు.

బెర్లిన్‌లో పాశ్చాత్యులహక్కులను రక్షించేవిషయంలో అమెరికా నిశ్చయాన్ని గురించి ఈ నాయకు లిరువురూ ఇటీవల స్పష్టంగానే ఉన్నారు.

లండన్‌లో నెహ్రూ అయూబ్ సమావేశం

జరుగవచ్చునని పాక్ మంత్రి సూచన

కరాచీ, ఏప్రిల్ 25: లండన్‌లో జరుగనున్న కామన్వెల్త్ ప్రధానుల సభ సందర్భంలో ఆ వ్యక్తులు మార్షల్ అయూబ్ ప్రధాని శ్రీ నెహ్రూ సమావేశంఅయ్యే అవకాశం మాత్రగా లేదని తాము చెప్పలేమని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ నేడు విలేకరులకు సమావేశంలో చెప్పారు.

అయితే ఈ సమావేశం జరగాలని లాంఛనప్రాయమైన సూచన ఏదీ ఇంతవరకు రాలేదని కూడా అయన తెల్పారు.

ఒకవేళ ఈసమావేశం జరిగినట్లయితే, శ్రీ నెహ్రూ, శ్రీ అయూబ్ కాశ్మీర్ సమస్యనుగూర్చి చర్చిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, తమకు సంబంధించినంతవరకు కాశ్మీర్ సమస్యను గూర్చి, దాని పరిష్కారాన్నిగూర్చి శ్రీ నెహ్రూతో చర్చించడానికి ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం జరుగుతుందని శ్రీ ఖాదిర్ చెప్పారు.

శ్రీ ఖాదిర్ ఈ 27, 28 తేదీలలో పెషావర్‌లో జరుగనున్న మధ్య ఐరోపా పాకిస్థాన్ రాజ్యాల మంత్రిమండలి సమావేశానికి హాజరై, అటు తరువాత లండన్‌వెళ్ళి అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ను కలుసుకుంటారు.

మార్షల్ అయూబ్ బుధవారంనాడు లండన్‌కు బయలుదేరి వెడుతున్నారు.

లండన్‌లోని ఏ భాగాన్ని గూర్చి అయినా భారత-చైనాదేశాలు తగువు తుకునే ఒప్పందాన్ని పాకిస్తాన్ సమర్థించదని, ఈ విషయాన్ని భారతదేశానికి ఇదివరకే తెలియజేయటం జరిగిందని విదేశాంగమంత్రి అన్నారు.

భారత-చైనాదేశాలు లడాక్ భూభాగాన్నిగూర్చి ఏదైనా ఒడంబడికే చేసుకున్నట్లయితే తమ వైఖరి ఏమిటో పాకిస్తాన్ నుంచీ ఒకసారి వ్యాఖ్య జనసమితికి స్పష్టంపజేసిందనికూడా అయన చెప్పారు. లడాక్ కాశ్మీర్‌లో భాగమని, కాశ్మీరు వివాదగ్రస్తమైన ప్రాంతం కనుక, దానిలోని భాగాన్ని తనంతట తాను ఏ విదేశీ ప్రభుత్వానికి బదిలీచేసే అధికారం భారతదేశానికి లేదని కూడా శ్రీ ఖాదిర్ వాదించారు.

దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణా విధానంపట్ల ఏర్పడుతున్న పరిస్థితుల దృష్ట్యా, ఆ దేశంతో పాకిస్తాన్‌కు గల వాణిజ్య సంబంధాలపై అంతి విధించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు శ్రీ ఖాదిర్ వెల్లడించారు.

భూటాన్ ప్రధాని బావమరదుల హత్య

చైనా సైనికబృందం ఘాతుకచర్య

షిల్లాంగ్, ఏప్రిల్ 25: భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీదోర్జి బావమరదులు ముగ్గురిని, ఇటీవల చైనా సైనికబలం తాలూకు బృందం తుపాకులతో కాల్చివధించారని నేడు ఇక్కడ విశ్వసనీయంగా తెలిసింది.

ఈ ముగ్గురు దలైలామా తూర్పు గూఢచారులుగా పని చేస్తున్నారని చైనీయులు ఆరోపించారట. చైనీయులు వీరిని ఎప్పుడు ఎక్కడ కాల్చివేసిందీ తెలియలేదు.

టిబెట్‌లో దలైలామా పరిపాలన సాగిన కాలంలో శ్రీ జిగ్మీదోర్జీ మామగారు శ్రీ త్సెరింగ్ పాపే, వ్యవసాయశాఖ మంత్రిగాను, ప్రధానమంత్రిగాను, వ్యవహరించారు. తరువాత టిబెట్ చైనీయులవశం అయిన తరువాత అయన విద్యామంత్రిగా పని చేశారు.

చైనీయుల అనుమతి కృత్యాలను వారు చేసే అవమానాన్ని, సహించలేక శ్రీ పాపే ఎనిమిదిమంది పాలక్రితిలాలాలో ఆత్మహత్య చేసుకున్నారని వెనుక ఒకవార్త వచ్చింది. అట్లా కాకుండా అయన విప్లవయోగానికి గురిఅయి, మరణించారనికూడా మరికొన్నివార్తలు వచ్చాయి.

భద్రాది ఆలయ నిధి

మరో రు 3 లక్షలకు వాగ్దానం: మంత్రి వెల్లడి

గుంటూరు, ఏప్రిల్ 26: భద్రాచల శ్రీరామాలయం పునర్నిర్మాణ నిధికి నిధులయిన రు 8 లక్షలలోను రు 2 లక్షలు వసూలయిందని, మరో రు 3 లక్షలకు వాగ్దానాలు కలవని, తితిమ్మాది కూడా తేలక గానే వసూలవుతుందని మంత్రి శ్రీ చంద్రమౌళి విలేకరులకు చెప్పారు. ఆలయ పునర్నిర్మాణానికి రు 24 లక్షలు అవుతుందని, నాలుగేళ్ళు పట్టవచ్చునని తెలిపారు.

మోటూరు పంచాయతీసమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనమునకు ఆంధ్రప్రదేశ్ పల్లికార్యశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శంఖుస్థాపన చేస్తున్నప్పటి చిత్రం. ప్రక్కనవున్నవారు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పంటా కృష్ణయ్యగారు.

సోమశిల, కావలి కాల్వలపై సత్వర నిర్ణయాలు చేయాలి

రాగిగనుల అభివృద్ధి: గనుల శిక్షణ కేంద్రం కళాశాలగా మార్పు

నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభలో ఆనెం సంజీవరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు, ఏప్రిల్ 24: సోమశిల ప్రాజెక్టు, కావలి-కనుపూరు కాల్వ, వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో అంచనాలు సిద్ధంగా వున్న చిన్ననీటి పనులుకూడా పరిశీలించాలని, గూడూరులోని గనుల శిక్షణ కేంద్రాన్ని ప్రథమ శ్రేణి కళాశాలగా రూపొందించి, గరిమెనపెంటలోని రాగిగనులు అభివృద్ధిపరచాలని, శ్రీ ఆనెం సంజీవరెడ్డి నేడు జిల్లా రాజకీయ మహాసభలో స్వాగత ప్రసంగంచేస్తూ సూచించారు.

సభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నూకల పరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఆనెం సంజీవరెడ్డి స్వాగతమిస్తూ ద్వితీయ ప్రణాళిక అమలులో ఆంధ్రరాష్ట్రం ఆదర్శప్రాయమైన దన్నారు. పరిహద్దు తగాదాలు ప్రస్తావిస్తూ చైనాబలగ ఎర్రపడ్డ ప్రమాదాన్ని హెచ్చరించారు. ప్రజలను దౌర్జన్యంతులజేసి భ్యాతిలు గుంపజేయటంలో కాంగ్రెసు వారులు చేయు వలసవది ఎంతయినా వున్నదని చెప్పారు. కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు రాజ్యాలు, నిజపరిస్థితిని వెల్లడిస్తూ ప్రతిగా వచ్చిన స్వతంత్రపార్టీ అభివృద్ధి గురించి ఏక విధానాలను నిశితంగా విమర్శించారు. గూడలిజమే శరణ్యమంటూ, దానికిగల పేర్లుగా మార్గాలు వివరించారు. పంచవర్షప్రణాళికలో ప్రజలకు కష్టాలు తప్పవని, త్యాగాలు చేయవలసి వుంటుందని, పారిశ్రామిక విప్లవమే మనకు మార్గమని, పాతికేండ్లలో చైనా గతి అభివృద్ధిని సాధించాలని చెప్పారు. నెలూరు జిల్లాలో చిన్ననీటి పనులకు కష్టాలు తప్పవని, పోలవరం గురించి తుది నిర్ణయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కనుపూరు కాలువ కాల్వ వెంటనే ప్రారంభించాలని, గూడూరులోని గనులశిక్షణ కేంద్రాన్ని, ప్రథమశ్రేణి కళాశాలగా రూపొందించాలని కోరారు. గరిమెనపెంట రాగిగనులను అభివృద్ధిపరచి, రాగి తీగ పరిశ్రమ పంటలవి నెలకొల్పాలని సూచించారు.

అధ్యక్షత వహించిన శ్రీ పరోత్తమరెడ్డి మాట్లాడుతూ చైనా ప్రమాదం, శ్రీ నెహ్రూ శాంతి కృషి, వివరించారు. ఆంధ్రలో ప్రణాళికలు అమలు, అభివృద్ధి సమీక్షించారు. కాంగ్రెసు సంస్థను ఎదిరించి నిలబడే పార్టీగాని, సమంగా తూగే పార్టీగాని, ఇక వుండబోదన్నారు. కమ్యూనిస్టుల మిడిసిపాటు ఆంధ్రలో ఎలా అణగిపోయిందీ చెప్పారు. తెలంగాణాలో కూడా కాంగ్రెసు విజయాలు సాధిస్తున్నదన్నారు. స్వతంత్ర పార్టీ నుంచి ప్రముఖులంతా తిప్పుకుంటున్నారని ఇక ఆంధ్రలో దానికి పాపం లేదనీ అన్నారు. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ఆంధ్రలో ప్రథమంగా ప్రారంభిస్తామని. వ్యవసాయ ప్రగతిపథంలోకూడా ఆంధ్రకు పేరువచ్చిందని చెప్పారు.

శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగిస్తూ కాంగ్రెసు ఏమీ చెయ్యలేదని వారు పునరాలోచించుకోవాలని, వారి విమర్శలు తమకు ఆశ్చర్యం కలిగిస్తున్నవని అన్నారు.

"ఈవాడు ఎన్నో ప్రజలు, ఆస్పత్రులు, పాఠశాలలు వెలిశాయి. ఇవన్నీ ప్రజాసహకారంతో ప్రజాకోసం ప్రభుత్వం చేసినవి కాదా? ప్రజాస్వామ్య పద్ధతులపైఅభివృద్ధిని సాధించగలుగుతున్నాం.

వ్యవసాయమే మన జీవనాభివృద్ధికి ముఖ్యమైనది. అది జరగనివాడు అధికోత్పత్తి వుండదు."

"కమ్యూనిస్టులకు కార్యాలు, కాపిడీలు అలవాటు. అలా కోట్లు పంపిణీచటం వారు చేసేపని. కులతిత్వాలు, కూలమాదిగ విభేదాలు మాచిపోవాలి. కాంగ్రెసును ప్రజలు బలపరచాలి." అని తిమ్మప్పగారు ముగించారు.

శ్రీ అలూరి సత్యనారాయణరాజు ఇలా మాట్లాడారు.

"ఆంధ్రప్రదేశ్ విడిన రంగాలలో సాధించిన అభివృద్ధి గమనీయమైనది. పెగా మొదటిపారిగా వారిజను ముఖ్యమంత్రిగా ఎన్నుకుని గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టింది. భారతదేశ కీలకమైన స్థానం మార్గదర్శకమైనది.

"స్వతంత్రపార్టీ రకరకాల స్వతంత్రుల పార్టీ. ఒక విధానం. సూత్రం, అంటూ లేదు. వారు చేసేది చౌకబారు ప్రచారం. వారికి సుణవకాశం ప్రజలే చెప్పగలరు."

శ్రీ కావలి-కనుపూరు కాల్వ గురించి శ్రీ ఆనెం సంజీవరెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి."

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వందన మర్పిస్తూ నెల్లూరుజిల్లా ఇతర జిల్లాల కంటె వెనుకబడి వున్నదని, వైద్య పాలిటెక్నిక్, కళాశాలలు కూడా లేవని విచారం వెల్లడించారు. పరిశ్రమ అభివృద్ధి అవశ్యకతని వివరించారు.

శ్రీ పెట్లగొట్ల పాలకృష్ణారెడ్డి అతిథులకు వందనం చేశారు.

కంపెనీల నిర్వహణ: ఉత్పత్తి వ్యయం

లోక్ సభలో విమర్శలకు మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: ప్రతి పరిశ్రమలోను ఉత్పత్తి వ్యయపు కాతాలు రూపొందించాలని పట్టుబడడానికి సమయం ఇంకా రాలేదని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా వాణిజ్యశాఖలో మంత్రి శ్రీ నిత్యానందకనుంగో నేడు లోక్ సభలో చెప్పారు.

గత ఏడాది కంపెనీల నిర్వహణ విషయంపై నేడు సభలో రెండు గంటలు సాగిన చర్చలో మంత్రి శ్రీ కనుంగో జోక్యం కలిగించుకొని పార్టీలతో కంపెనీలు నిర్వహించుకోవాలనే భావాలు పెరిగి కొంది కంపెనీలు స్వయంగా ఉత్పత్తి వ్యయం నివేదికలు తయారుచేసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిపుణులను తయారుచేయడానికి కంపెనీల నిర్వహణ శాఖవారు విడిగా ఒక కేంద్రాన్ని నెలకొల్పాలన్నారు.

దస్త్రాలలో పాలన్నా పత్రులకు కంపెనీల నిర్వహణలో అవ్యవస్థలకు అవకాశమిచ్చే లోపాలు కంపెనీల చట్టంలో కలవని వానిని సవరించాలని కోరారు. మంత్రి శ్రీ కనుంగో కూడా కంపెనీల నిర్వహణ సామర్థ్యం పెంచవలసి వున్నదూట నిజమని, కంపెనీల చట్టం సవరణ బిలు ప్రస్తుతం సెలెక్టు కమిటీ పరిశీలనలో కలదని వివరించారు. కంపెనీ సెక్రటరీలుగా వుండేవారికి అర్హతలు, యోగ్యతలు నిర్ణయిస్తున్నారని. దానివల్ల నిర్వహణ సామర్థ్యం కొంతవరకు పెరగవచ్చునని చెప్పారు. ఒక ఏడాదిలో కొన్ని కంపెనీలు హెచ్చుమాటాడినవాన్ని సేకరించి సంగుచ అర్థిక శిక్షణ కేంద్రంలో జరుగుతున్నదని భావించారు దన్నారు.

కావలి కాలవకు ప్రణాళికా సంఘం ఆమోదించదు

ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

కావలి, ఏప్రిల్ 26: "కావలి-కనుపూరు కాల్వకు రు 1 కోటి ఖర్చవుతుంది. కాని దీనిమీద 2½ శాతం కూడా గిట్టదు. అందువల్ల ప్రణాళికా సంఘం ఆమోదిస్తుందని నేను ఆశించాను. అయితే ఎకరానికి రు 100 అభివృద్ధి పన్ను వాలు గెండు, అప్పుగా, రు 80 లక్షలు ఇస్తే కాల్వ త్రవ్వకం జరగవచ్చు" నని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ జరిగిన కావలి తాలూకా రైతుసభలో చెప్పారు. ముఖ్యమంత్రి, శ్రీ సంజీవయ్య, మంత్రి శ్రీ అలూరి సత్యనారాయణ రాజు, కూడా సభకు హాజరయ్యారు.

దీనిపై రు 40 లక్షలు అప్పుగా ఇవ్వడానికి, ఎకరానికి రు 100 అభివృద్ధి పన్ను వసూలు చేయటానికి సంసిద్ధి అంగీకరించిన విషయం పాఠకులకు తెలిసినదే. తీర్మానాన్ని శ్రీ పున్నయ్య ఇల్లి హరిప్రసాదరెడ్డి ప్రతిపాదించారు.

సభకు శ్రీ సంజీవయ్య అధ్యక్షతి వహించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ అయ్యపరెడ్డి, రైతుల తరఫున శ్రీ దేవరెడ్డి కోదండరామిరెడ్డి వినతిపత్రాలు సమర్పించారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ఈ కావలి-కనుపూరు కాల్వ, అక్కడకూడా, తాలూకాలో 8 చోట్ల ఎకరాలకు నీరు అందిస్తుందని చెప్పారు. శ్రీ అలూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ కృష్ణా చెన్నాగు అనులు జరిగినవుంటే ఈ పనికి పన్నుటేలతో ఈ ప్రాంతంలో కరవులు లేకుండా వుండేదని, అయితే మన క్షేమం, సర్కారు ప్రజల చిరకాల వాంఛ గనుక నిధి సాధనకు ప్రథమస్థానమిచ్చామని శ్రీ కోటారెడ్డి గారు వినతిపత్రంలో పేర్కొన్నందుకు ఈ ప్రాంత ప్రజల త్యాగబుద్ధిని, సోదరభావాన్ని, ప్రశంసిస్తున్నామన్నారు ఎకరానికి రు. 100 అభివృద్ధి పన్నుగు 50 లక్షలు అప్పుగా ఇస్తే కావలి కాల్వ సంగతి ఆలోచిస్తామన్నారు. శ్రీ నాయుడు సంజీవయ్య ప్రసంగిస్తూ రు 40 లక్షలయినా అప్పుగా ఇవ్వాలని కోరారు.

కావలిబాకకు శ్రీ నూకల పరోత్తమరెడ్డి ప్రారంభించారు.

గుంటూరులో అస్తి పన్ను హెచ్చింపు

పురపాలకుల వ్యతిరేకత

గుంటూరు, ఏప్రిల్ 26: పురపాలకులు విన్న శ్రీ ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై 1960-61 ఆస్తిపన్నుల హెచ్చింపును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. హైకోర్టు తీర్పు వలన గుంటూరు నుంచి మారిపోవటంతో ఇండస్ట్రీలు పడిపోయాయని, పన్ను విధింపు అధికారులు కేవలం పూర్వగణాలపై ఆధారపడి అత్యనిర్ణయాలు చేశారని, హెచ్చింపులు చెల్లరాదని తీర్మానంలో పేర్కొన్నారు. నోటీసులు ఇవ్వకుండా అమలుచేయాలి అంటే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తీర్మానాన్ని శ్రీ యస్. వి. యల్. నరసింహారావు ప్రతిపాదించగా, శ్రీ యల్. యస్. సూర్యనారాయణ బలపరచారు.

బాలికకు అంగవైకల్యం

రు 2 వేలు పరిహారం: దేవస్థానం ఆదేశం

తిరుపతి, ఏప్రిల్ 26: ఒక బాలిక కాలుమీదుగా "వ్యాన్" పోయినకారణంగా ఆ బాలికి ఎడమ కాలుతీసివేయవలసి వచ్చిన పరిస్థితి ఏర్పడినందుకు పరిహారంగా రు 2 వేలు ఆ బాలికకు తిరుమల తిరుపతి దేవస్థానంవారు, వ్యాన్ డ్రైవరు, చిత్తూరు జిల్లా మునసబు శ్రీ పి. వి. దొరపతి తీర్పునిచ్చారు. శ్రీ బాలిక పేరు ఆర్. రాజ్యలక్ష్మి. ఈ సంఘటన 1958 ఏప్రిల్ 28 న జరిగింది. ఈ వ్యాన్ దేవస్థానం వారిది.

మార్కాపురంకుర్తాళం పీఠాధిపతి ఆగమనం

మార్కాపురం, ఏప్రిల్ 22: తిరునల్వేలిజిల్లా కుంకాశి శ్రీవిద్యాపీఠాధిపతులు శ్రీ త్రివిక్రమ గణపతి పండితారతిస్వామివారు పురప్రముఖుల ఆహ్వానాన్ననుసరించి 18 వ తేదీ ఉదయం ఇక్కడకు వచ్చేశారు. స్థానవాసి సంఘం తరఫున శ్రీ పి. విశ్వనాథరావు, టి. జానభూమారావు ఘన స్వాగతం యిచ్చారు. శ్రీ స్వామివారికి స్వాయవాదసంఘము రు 16 సమర్పించారు. మరునాడు శ్రీ తిరుమల కొండ స్వామివారి ఆలయం సందర్శించారు. ఆలయ ధర్మకర్తలు ఆలయ మర్యాదలతో సత్కరించారు. మొన్న శ్రీశైలం వెళ్లారు.

నెల్లూరు, ఏప్రిల్ 22: శ్రీ మల్లవరపు జనార్దనరావు అధ్యక్షతన కృష్ణాపేట రామాలయం గాంధీజీ పాఠశాల మండలి పర్యవసాన్యాలు 17 వ వార్షిక సమావేశమై 1960-61 కి ఈ సంవత్సరానికి కార్యనిర్వాహకులను ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ బొర్రా పుల్లయ్య, అసిస్టెంటు అధ్యక్షులు; శ్రీ పోలూరి రాఘవులు; కోశాధికారి: శ్రీ పోలూరి పాపయ్య; సహాయ కోశాధికారి: శ్రీ టి. వి. రామయ్య; డైరెక్టరు: శ్రీ టి. వి. వెంకయ్య. సంగీత దర్శకుడు: శ్రీ జి. సి. పాపయ్య. గౌరవ ఆడిటరు: శ్రీ వి. వి. బాబు, కార్యదర్శులు జి. రాఘవులు, ఎస్. ఉమాపతి, టి. యల్. మునిస్వామిలను సభ్యులుగా ఎన్నుకున్నారు.



"కడుపు పొట్టా మిత్రమా! ఏ అమ్మని నీకు బయోసాల్ అమ్మని అనగు. అది పిల్లలను ఆరోగ్యవంతమగును, ఆహ్లాదకరమగాను వుంచును."

బయోసాల్
(గ్రైప్ మిక్చర్)

జె. అండ్ జె. డిస్టిలరీస్
హైదరాబాద్ దక్కన్

1677

ఎగుమతుల అభివృద్ధికి

లాయిడ్స్ బ్యాంక్ లిమిటెడ్ విదేశ వ్యాపారం తన తమ ఖాతాదారులకు ఎప్పటి కప్పుడు పూర్తి సహాయాన్ని ప్రత్యేక సలహాలను అందజేస్తోంది ప్రపంచ మంతటా తనకు గల పలుకుబడి, సంబంధాందాన్నాలు వలన ఎగుమతిదారులకు అతి ముఖ్య విషయాలను తెలిపి విదేశీ విదేశాంతర్గత వ్యాపార సంబంధాలు నెలకొల్పుటకు తోడ్పడుతోంది.

లాయిడ్స్ బ్యాంక్
లిమిటెడ్
(ఇంగ్లండులో స్థాపితము)

ఇండియా, పాకిస్తాన్ & బర్మాలలో బ్రాంచీలున్నవి.

ఇంగ్లండు, వేల్సులో 1770 ఆఫీసులకు పైగా వున్నాయి (అసోసియేట్లు ఏజెంట్లు & కరస్పాండెంట్లు ప్రపంచ మంతటా వున్నారు)

చల్లని...
రమ్యమైన...
వస్త్రాలు
వేసంగికి తగినవి

మఫత్‌లాల్
2x2 వాయిల్స్
లినోన

ది మఫత్‌లాల్ మిల్స్
వున్నింగ్ & మాన్యుఫ్యాక్చరింగ్ కం. లి., బరోడా

గంటల పంచాంగం

కార్యనామ సం॥ వైశాఖ శు॥ తదియ 1960 సం॥ ఏప్రిల్ 28 గురువారం శు॥ తదియ పూర్తి కృత్తిక ఉ 7-31 వర్జ్యం లా॥ 1-5 ల 2-51 వు.
శు॥ తదియ ఏప్రిల్ 29 శు॥ శుక్రవారం శు॥ తదియ ఉ 6-7 రోహిణి ప 9-58 వర్జ్యం లా॥ 4-10 ల 6-0 వు.

ఆంధ్రపత్రిక
మరుగు పేరుతో ప్రచురించిన
పత్రికల యజమాన్యము తన మనుగడకై కలిగి వా కొరకుండు నని పేర్కొనుచు
వేదాంతము పరమధర్మ పత్రికలు నెల్లిక్కి
(సుబోధకము)
కార్యనామ సం॥ వైశాఖ శు॥ తదియ
గురువారం

దక్షిణకొరియా

—(*)—

యూరప్‌లో జర్మనీని పోలి విభక్తమై ఏమి జరిగినా ప్రపంచ యుద్ధానికి దారితీయగల ప్రదేశాలు ఆసియాలో రెండువున్నవి (1) దక్షిణ కొరియా (2) దక్షిణ వియత్‌నాం. ఈ రెండు ప్రాంతాల మీద అమెరికా యుద్ధత్తువున్న రాజకీయపక్షాలు, నాయకులు ఏలుబడి సాగిస్తున్నారు. అయితే అమెరికా ఏ స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను ఆకాంక్షించి, వీరికి మద్దత్తు ఇస్తున్నదో అదిమాత్రం ఈ రాజ్యాలలో కన్పించడం లేదు.

దక్షిణ కొరియాలో ఇప్పుడు విద్యార్థులు ఒక విప్లవాన్ని సాగించి దాని అధ్యక్షుడైన డా॥ సింగ్మన్ రీని పదభ్రష్టుణ్ణి చేయగల్గినారు. డా॥ రీ ఇప్పటికి 12 సంవత్సరాలనుంచి దక్షిణ కొరియాను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలిస్తున్నారు. ఈయన అధికారాన్ని సంరక్షించడానికి అమెరికా కోట్లకొలదీ డాలర్లు ఖర్చు పెట్టింది; ఖర్చు పెడుతూ ప్రజల కోర్కెలను పరిగణనించవలసిందని కూడా డా॥ రీని కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఈ విద్యార్థుల ఉద్యమం బయలుదేరిన అనంతరం కూడా అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెర్టర్ దక్షిణ కొరియా అధ్యక్షుడు డా॥ రీని ప్రజల కోర్కెలను గణించవలసిందని, అత్యధిక దమననీతికి దిగవద్దని సలహా ఇచ్చారు. కాని డా॥ రీ ఈ సలహాను పాటించలేదు. కాబట్టి పదభ్రష్టులైనారు.

డా॥ రీ వంటి అధికారులు ఎప్పుడైనా ఇట్లాగే పతనం చెందుతూ వుంటారు. ఈయన హయాంలో ఇంతవరకు నాల్గు పార్లు ఎన్నికలు జరిగినవి. ఒక్కసారి కూడా అవి సరిగా జరగలేదు. అట్లా ఈ అన్యాయాన్ని ప్రతిఘటించుకొనడం విముక్తం డా॥ రీ చేయనివని అంటూ లేదు. ప్రభుత్వ బలాన్ని, పోలీసు బలాన్ని తనకు అనుకూలంగా ఉపయోగించుకున్నాడు. కమ్యూనిస్టు వ్యతిరేక యువజన మండలి అంటూ పెట్టి తనకు కాని ప్రజలను, ప్రజానాయకులను హింసలు పెట్టాడు. అంతేగాక ఎన్నికలలో తనకు ప్రతికూలయిన వారిని అనేక రకాలుగా హింసించాడు. కొందరిని కమ్యూనిస్టులని ఉరి తీయించాడు. ఈ విధంగా 12 సంవత్సరాల నుంచీ సాగుతూవచ్చిన దమన్నార్గాలు మొన్న మార్చిలో జరిగిన ఎన్నికలలో పరాకాష్ఠాయిని అందుకున్నవి. ఈ దుర్మార్గాలకు వ్యతిరేకంగానే దక్షిణ కొరియాలో ఇప్పుడు ఈ విప్లవం సాగింది. డా॥ రీ పదవీచ్యుతి సంతరించి చింది.

ఈ విప్లవాన్ని సాగిస్తూ ప్రజలు కోరిన కోర్కెలు ఇవి: (1) డా॥ రీ రాజీనామా ఇవ్వాలి. (ఇది జరిగింది.) (2) స్వతంత్రమైన ఎన్నికలు జరగాలి. (3) అధ్యక్ష పద్ధతి ప్రభుత్వం గాక ప్రధానమంత్రి పద్ధతి ప్రభుత్వం ఏర్పడాలి. ఈ కోర్కెలను దక్షిణ కొరియా పార్లమెంటు కూడా తిర్మానరూపంలో ఆమోదించింది. డా॥ రీ కూడా తాను రాజీనామా ఇస్తూ కొత్త ఎన్నికలకు ఉత్తర్వు చేసివున్నాడు. అయితే ఈ సారి ఎన్నికలలో డా॥ రీకి గాని, ఆయన లిబరల్ పక్షానికి గాని సంబంధం వుండనీయరాదు.

డా॥ రీ రాజీనామా ఇవ్వగానే దక్షిణ కొరియా సర్వసేనాని దేశంలో దాదాపుగా అన్నిచోట్ల సైనిక శాసనాన్ని అమలు పరిచారు: ఈ సైనిక శాసనం ఎంతకాలం సాగుతుందో, ఎన్నికలు ఎట్లా సాగుతాయో ఇంకా తెలియలేదు. అధికారం ఎవరిచేతుల్లో నిలుస్తుందో కూడా విశదంకాలేదు. సైన్యం చేతుల్లో నిలిస్తే వారు ఎన్నికలు ఎప్పుడు జరుపుతారు? ఎట్లా జరుపుతారు? ముందర్లైన విషయాలు తేలవలసివున్నవి. సైన్యం అధికారాన్ని గ్రహించక పోతే తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పక్షంలో ఆ ప్రభుత్వం ఎట్లా నడుస్తుందో కూడా చూడవలసి వుంటుంది. ఇంతకీ డా॥ రీ అమలు జరిపిన రాజ్యాంగం దక్షిణ కొరియాలో పని చేయలేదు దానిని డా॥ రీ తన ఇష్టం వచ్చినట్లు మార్చడం కూడా జరిగివుంది. అందువల్ల దక్షిణ కొరియాకు ఇప్పుడు కొత్త రాజ్యాంగం అవసరం అవుతున్నది. ఈ అన్ని విషయాలను దక్షిణ కొరియా అధినేతలు, ఎవరైనా వారు ఆలోచించుకోవలసి వుంటుంది.

అన్నింటికంటే ఎక్కువ శ్రద్ధతో చూసుకోవలసి వున్న విషయం ఏమిటంటే దక్షిణ కొరియాలో ఒక నియంతృత్వం పోయి, ఇంకో నియంతృత్వం ఏర్పడకుండా చేయడమే. ఇది సైనిక నియంతృత్వంగా రూపుపొందితే, అమెరికా ప్రతిష్ఠకు ప్రపంచంలో దెబ్బ తగులుతుంది. కాబట్టి ఈ దక్షిణ కొరియా విషయంలో అమెరికా తనవైఖరిని అనందిగ్ధంగా ప్రకటించి, అక్కడ ప్రజా స్వామ్య భ్రాంతిగాక యథార్థమైన ప్రజా స్వామ్యం ఏర్పడేట్లు చూడవలసివున్నది. ఇప్పుడు ఈ విద్యార్థి విప్లవ విజయాన్ని అమెరికా హర్షిస్తున్నదంటే దక్షిణ కొరియాలో పరిస్థితులు ఇకనైనా చక్కబడగలవని ఆశించవలసివస్తున్నది.

ప్రణాళికపై ప్రతికూల పక్షాలలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26. ప్రణాళికలు పేపట్టినప్పుడు ప్రతికూలపక్షాలతో సంప్రతించి తీరాలని రష్యా ప్రభుత్వాలను కేంద్రప్రభుత్వం అడ్డుపెడుతూనే ప్రధానమంత్రి ఇవ్వాళ రాజ్యసభలో అన్నారు.

మూడవప్రణాళికను రచించడం చేపట్టినప్పుడు ఒకటి రెండు రాష్ట్రాలలో కన్న తక్కువకక్షల ప్రతికూలపక్షాలను సంప్రతించడం జరగలేదేమని శ్రీ భూపేశగుప్త అడిగారు.

దానికి జవాబుగా ప్రధాని ఇట్లా అన్నారు: రాష్ట్రీయ స్వాతంత్ర్యం అనేది ఒకటి పుట్టుకతో సంక్రమించిన గౌరవనీయతత్వం. దాని పరిధిలోనున్నట్టుగా దాన్ని ఉపయోగించుకోవడం జరుగుతుంది. ఒక్కొక్కప్పుడు సలహాలు ఇస్తాము. అంతేగాని అడ్డుపెట్టడం. పిల్లా పుచికలనితో కట్టి అట్లా వాడు వ్యవహరిస్తారు.

దీనికిముందు పార్లమెంట్ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎస్. మజ్రా, శ్రీ గుప్త వేసిన ఇంటర్వ్యూకు జవాబుచెప్తూ ఇట్లా అన్నారు: ప్రణాళికలకు సంబంధించిన విషయాలను ఆలోచించేటందుకు శాశ్వత సంప్రదింపులను ఏర్పాటుచేస్తే చేయవచ్చునని రాష్ట్రాలకు సూచించాము.

దక్షిణభారత హిందీ ప్రచారసభ:

ప్రాథమిక, విశారద పరీక్షాఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 26: ఈ మధ్య ఫిబ్రవరిలో జరిగిన ప్రాథమిక, విశారద పూర్వార్థ, ఉత్తరార్థ పరీక్షలలో పాల్గొంటి సంబంధుగల అభ్యర్థులు ఈ తీర్పులయ్యాయి.

ప్రాథమిక

మొదటి తరగతి: 6 24 60 62 87 92 162 265 229 243 248 258 261 269 272 277 283 285 286 295 881 261 840 841 860 865 885 889 89 892 425 46 451 458 455 456 461 506 556 557 568 574 590 594 604 605 606 609 617 619 647 648 668 672 675 677 678 679 693 696 708 715 722 784 747 767 767 769 770 778 777 779 872 టు 785 788 794 796 టు 801 804 810 832 866 872 881 885 886 890 89 905 907 912 913 914 921 925 927 945 950 955 977 987 994

1024 33 49 1126 80 86 84 86 43 50 55 68 71 89 90 9 1204 96 1358 70 84 88 97 1405 08 15 21 29 38 38 48 50 81 91 1504 57 58 79 1608 56 58 59 9 1751 55 81 89 99 1817 20 45 52 67 88 1910 12 33

2006 20 39 32 61 62 78 67 68 71 87 2124 65 76 88 89 6218 48 49 2358 74 09 93 98 2405 25 33 34 69 78 79 81 91 95 2508 04 00 59 60 87 90 94 2602 03 05 29 81 89 49 58 72 88 2706 08 17 21 26 31 50 51 59 62 64 89 94 2800 06 19 25 26 27 45 54 56 58 63 84 98 2900 18 19 24 35 50 60 79 8 81 87 88 89 99.

3055 07 28 50 68 3148 54 55 68 81 94 3209 20 26 38 43 46 47 70 71 72 99 3314 20 37 45 50 52 54 57 58 67 75 78 86 89 99 3419 24 26 35 68 80 3518 41 50 53 58 60 66 72 3622 24 36 37 43 47 49 64 72 88 89 2705 20 68 70 71 76 81 90 3804 07 10 12 16 3901 02 09 48 55 68 64 78 88 84 99

4004 12 18 19 22 23 25 34 69 70 72 81 94 96 99 4105 93 05 07 08 10 11 18 26 27 28 31 32 87 4212 15 19 22 28 69 83 98 4300 01 02 13 14 19 68 69 78 4419 72 73 4510 12 18 19 30 32 35 43 44 48 50 62 67 69 70 78 79 82 85 89 89 94 టు 97 4605 08 10 11 12 17 32 38 62 82 4721 37 41 44 50 55 56 61 62 63 4827 38 39 40 63 78 83 4900 15 19 59 75 99.

5008 10 12 13 16 18 24 29 36 40 42 46 49 54 57 61 5131 97 99 5215 41 44 5340 5415 18 24 70 74 78 87 88 5504 04 08 5600 28 33 47 54 84 90 5787 88 89 45 55 60 63 80 83 5804 05 09 40 5929 34 36 66 67 72 84 85 86 93 94.

6003 12 20 30 32 6119 11 19 17 22 23 24 41 42 72 76 89 6212 17 41 42 50 55 62 67 68 72 73 78 80 83 87 89 94 96 6306 20 44 59 59 76 77 6412 14 16 17 28 31 33 56 92 94 6500 37 49 51 98 6608 02 04 08 18 19 67 90 6709 17 12 20 22 24 25 27 30 38 58 69 86 91 93 94 6801 32 36 38 42 48 45 49 52 53 58 64 70 90 6909 57.

